

రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఐ సంజీవ్, సంస్థ ప్రతినిధులు

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలువాలి

తొర్రూరు, ఫిబ్రవరి 26: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని సీఐ టీ సంజీవ్ అన్నారు. సోమవారం చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హనుమకొండ సంయుక్తంగా తొర్రూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. సుమారు 140 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి వెంకన్న, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు రాజేందర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, కిరణ్‌కుమార్, ఉపేందర్, పాండు, 8వ వార్డు కౌన్సిలర్ నర్కూటి గజానంద్, మేమున్నాం సంస్థ కార్యకర్తలు ఉపాధ్యక్షుడు పేర్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటేశ్, కార్యదర్శి పేర్ల ముత్తయ్య, కోశాధికారి పత్తి పవన్ పాల్గొన్నారు.

'శ్రీనలంద'లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్

తల్లిదండ్రులకు జ్ఞాపిక అందజేస్తున్న విద్యార్థులు

తొర్రూరు, ఫిబ్రవరి 126: డివిజన్ కేంద్రంలోని శ్రీనలంద పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్ సోమవారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ పిల్లలకు పాఠశాల స్థాయి నుంచే కుటుంబ విలువలు నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, నానమ్మ, తాతయ్య, పెద్దలు, ఉపాధ్యాయులపై గౌరవం కలిగి ఉండాలన్నారు. అనంతరం తల్లిదండ్రులకు సన్మానించారు. అకడమిక్ డీన్ డి.యాకన్న, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాంకీ, జోనల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ మహేశ్, శ్రీహరి, జోనల్ ప్రైమరీ కో ఆర్డినేటర్ అశ్విన్, ప్రైమరీ ఇన్‌చార్జి పుష్ప, ఇన్‌చార్జి శ్వేతారెడ్డి, ప్రోగ్రాం ఇన్‌చార్జి స్వాతి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ సభలో అధికారులు

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

డోర్నకల్, ఫిబ్రవరి 26: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమ వారం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పనులపై 14వ విడుత సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 30 జీపీలు ఉండగా, మొదటి రోజు 20 గ్రామపంచాయతీల్లో 1-4-2022 నుంచి 31-3-2023 వరకు జరిగిన పనుల రికార్డులను తనిఖీ చేశారు. అడిషనల్ డీఆర్‌డీవో శాంతకుమారి, ఏఎస్‌వో యాకూబ్, విజిలెన్స్ అధికారి ఆథామ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో పార్థసారథి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.** NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.** NTW-5693

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443

B.SC NURSING ADMISSIONS

★B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.** NTW-0353

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800. NTW-323173

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒలివ్, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

CHANGE OF NAME

★I, **THOTA NEELIMA, W/o. RAVI THOTA,** R/o. Flat No. 301, Jaganmatha White House Apartments, Pochamma Maidan, Warangal-506002, Changed my name as **GANDHAM NEELIMA, W/o. RAVI THOTA.** Hence forth I shall be called as **GANDHAM NEELIMA, W/o. RAVI THOTA** for all the Purpose. NTW-00

CHANGE OF NAME

★**I, MUMTAZ BEGUM, R/o. 7-5-1,** Machili Bazar, Hanamkonda, Warangal, TS. I have Changed My Husband Name from ZAHOOR AHMED KHAN to Late. SK ZAHOOR AHMED. NT-311959

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లాలో మొత్తం 19 సెంటర్లలో కొన్ని ఏజెన్సీ మండలాల్లో ఉండగా అక్కడ పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. సెంటర్లను సీఎస్, డీవోలు నిరంతర పర్యవేక్షణలో ఉంచాం. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సాఫీగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేశాం.
– సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఈనెల 28 నుంచి ప్రారంభం
- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో 19 పరీక్ష కేంద్రాలు.. 9,469 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 26: ఈనెల 28 నుంచి మార్చి 14 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు ఉండగా, అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు అప్రమత్తమైన జిల్లా యంత్రాగం అప్రమత్తమై అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల సందేహాలు, హాల్ టికెట్లు, పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాసేలా కౌన్సెలింగ్ కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను సిద్ధం చేశారు.

సిలబస్ పూర్తి

ఇంటర్ విద్యార్థులకు జనవరిలో సిలబస్ పూర్తి చేశారు. అన్ని అంశాలపైన విద్యార్థులతో పునశ్చరణ చేయించారు. ప్రత్యేకంగా సైన్స్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాస్ తీసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్లాన్ ప్రకారం వారిని మెరుగుపరిచారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. కఠిన అంశాలపై అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లాలో ఫస్టియర్ విద్యార్థులు 4,560 మంది, సెకండియర్ 4,909 మంది.. మొత్తం 9,469 మంది ఉన్నారు. అన్నికేంద్రాల వద్ద విద్యార్థులకు పరీక్షల కోసం బెంచీలు, ఫ్యాన్లు, తాగునీరు, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రం వద్ద ఆశావర్కర్, ఏఎన్ఎం, సిబ్బందిని ఉంచారు. విద్యార్థుల కోసం మాస్క్‌లు, శానిటైజర్లను సిద్ధం చేశారు.

నిమిషం నిబంధన

ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు ఉంటాయి. ఇంటర్ పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. దీని పై ముందస్తుగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థిని పరీక్షకు గంట ముందే సెంటర్‌కు తీసుకురావాలని సూచిస్తున్నారు. విద్యార్థుల పరీక్షల కోసం ఆర్టీసీ సమన్వయంతో అన్ని ఏరియాల్లో సకాలంలో బస్సులు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో 19 పరీక్ష కేంద్రాలు

జిల్లా వ్యాప్తంగా 19 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున ఇన్విజిలేటర్లను నియమించారు. జిల్లాలో మొత్తం 421 మంది ఇన్విజిలేటర్లకు పరీక్షలపై మూడు రోజులు శిక్షణ ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బృందంలో నాలుగు పర్యవేక్షణ బృందాలను, రెవెన్యూ, పోలీసులు సైతం కేంద్రాలను సందర్శించనున్నారు.

రైతులపై పాశవిక చర్యలను వీడాలి

ఢిల్లీలో రైతులకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : రైతులపై మోడీ ప్రభుత్వం పాశవిక చర్యలను వీడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. సోమవారం ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి మద్దతుగా సీపీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కొద్ది రోజులుగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై దాడులను చేస్తోందన్నారు. దేశంలో మత రాజకీయాలు చేస్తూ పేదలను ఇబ్బంది పెడుతున్న మోదీని ఇంటికి పంపాలన్నారు. నాయకులు విశ్వేశ్వరరావు, అజయ్ సారథి, సుధాకర్‌రెడ్డి, కే శ్రీనివాస్, పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, రాజన్న పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి

గూడూరు: మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డీఈ విజయ్

కురవి/గూడూరు, ఫిబ్రవరి 26: వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించాలని ట్రాన్స్‌కో మహబూబాబాద్ డివిజనల్ ఇంజినీర్ పి.విజయ్ సిబ్బంది ఆదేశించారు. కురవి సబ్ డివిజన్ పరిధి కురవి, సీరోలు, డోర్నకల్, గార్ల మండలాల విద్యుత్ సిబ్బంది సమావేశం ఇన్‌చార్జి ఏడీఈ జయప్రకాశ్ నారాయణ ఆధ్వర్యంలో స్థానిక ఓం ఫంక్షన్ హాల్‌లో, కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల విద్యుత్ అధికారులు, ఉద్యోగుల సమావేశం ఏడీఈ కవితతో గూడూరులో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ లైన్ మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేసే ముందు పైఅధికారులకు, వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాబోయే పదోతరగతి, ఇంటర్‌మీడియట్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఐదు మండలాల ఏఈలు శారద, జయప్రకాశ్‌నారాయణ, మహేందర్‌రావు, సుమన్, గూడూరులో ఏఏవో రమేశ్, ఏఈలు ప్రణీత్, సురేశ్, అమ్ములు, సబ్ ఇంజినీర్లు ప్రవీణ్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

జాతర పనులపై నేడు సమీక్ష

హాజరుకానున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్

కురవి, ఫిబ్రవరి 26: మార్చి 7 నుంచి 22 వరకు నిర్వహించనున్న కురవి భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల జాతరపై మంగళవారం సమీక్ష నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. మహబూబాబాద్ ఆర్డీవో అలిమేలు అధ్యక్షతన జరిగే సమీక్షలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ హాజరుకానున్నారు. నాగమయ్య దేవస్థానం ఆవరణలో మధ్యాహ్నం 2గంటలకు సమీక్ష ఉంటుందని, అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.

రాజస్థాన్ యువకులపై దాడి

కురవి, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని గుడి సెంటర్‌లో ఉన్న రాజస్థాన్ టీ స్టాల్‌లో పనిచేస్తున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన నర్పత్‌సింగ్, బెరుసింగ్, సబైసింగ్‌పై స్థానిక యువకులు దాడి చేసి గాయపరిచారు. రాత్రి 10 గంటల సమయంలో టీస్టాల్‌కు వచ్చిన యువకులు కావాలని గొడవ పెట్టుకుని దాడి చేసి ముగ్గురిని గాయపరిచారు. గాయాలపాలైన వారు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి, ఫిబ్రవరి 26: మండలంలోని చీమ్లాతండా గ్రామ పంచాయతీ పరిధి భంగ్యాతండాలో రూ.5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు కాగా, సీసీ రోడ్డు పనులను సోమవారం కురవి ఎంపీపీ గుగులోత్ పద్మావతీ రవినాయక్ ప్రారంభించారు. కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు భూక్య మంగీలాల్, హచ్యనాయక్, దారావత్ వెంకన్న, భూక్య చింగ్యా, దారావత్ రాధాకృష్ణ, వాగ్య, చంగా, చంద్రు, సుందర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గుగులోత్ పద్మావతి

వితంతు పెన్షన్లు మంజూరు చేయాలి

కురవి, ఫిబ్రవరి 26: మండలంలోని వితంతువులకు పెన్షన్లను మంజూరు చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం నాయకులు కిషన్‌నాయక్ మాట్లాడుతూ వితంతువులు ఇల్లు గడవక దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం అర్హులైన వితంతువులు, దివ్యాంగులకు తక్షణమే పెన్షన్‌లు మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీణ, బద్రి, సుగుణ, తారాచంద్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘ ప్రతినిధులు, వితంతువులు

5 లీటర్ల గుడుంబా, 50కిలోల బెల్లం పట్టివేత

చిన్నగూడూరు, ఫిబ్రవరి 26: మండలంలోని తుమ్మలచెరువు తండాలో ఆదివారం రాత్రి స్థానిక పోలీసులు దాడి చేసి 5లీటర్ల గుడుంబా, 50కిలోల నల్లబెల్లం, 100 లీటర్ల పానకం పట్టుకున్నారు. ఎస్సై జాన్సి తెలిపిన వివరాల ప్రకారం.. తండాలో తనిఖీలు చేపట్టగా దరావత్ తారమ్మ ఇంటి వద్ద నాటుసారా, పానకం, వీరారం గ్రామానికి చెందిన ముత్యాల శ్రీను వద్ద 50కేజీల నల్లబెల్లం, కేజీ పటిక, జంగ్లికొండకు చెందిన మరో వ్యక్తి రేషన్ బియ్యం తరలిస్తుండగా సోమవారం 150 కేజీలు పట్టుకున్నట్లు వివరించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది కిషన్, మోహన్, సోమన్న ఉన్నారు.

బాలాజీ అగ్రిమాల్‌ను సీజ్ చేయాలి

షాప్‌ను సీజ్ చేయాలని రోడ్డుపై ఆందోళన చేస్తున్న తండా రైతులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : పట్టణంలోని శ్రీ బాలాజీ అగ్రిమాల్ ఫెర్టిలైజర్ షాప్‌ను వెంటనే సీజ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ షాప్ ముందు రైతు భూక్య రాందాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన పది మంది రైతులు నిరసన తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లో ఆర్ఎన్ఆర్-1548 రకం వరి విత్తనాలను బాలాజీ అగ్రిమాల్‌లో కొనుగోలు చేయగా, రెండు నెలలకే పొట్టకు వచ్చి కంకి పెడుతున్నాయని పేర్కొన్నారు. ఎకరాకు రూ.60వేల చొప్పున పెట్టుబడి పెట్టామని, నకిలీ విత్తనాలు అమ్మి మోసం చేస్తున్న షాప్‌ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. టౌన్ పోలీస్‌లు వచ్చి వ్యవసాయ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు నిరసన విరమించారు.

బాధిత రైతులకు న్యాయం చేస్తాం

నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని మండల వ్యవసాయ అధికారి తిరుపతి తెలిపారు. సోమవారం మండలంలోని బాబునాయక్ తండా రైతులు నకిలీ వరి విత్తనాలు అమ్మిన బాలాజీ అగ్రిమాల్ షాప్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో మండల వ్యవసాయ అధికారి తండాలోని రైతుల వరి పొలాన్ని పరిశీలించారు. పైఅధికారులకు తెలియజేసి వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా నిర్ధారించి తగిన న్యాయం చేస్తామని ఏవో పేర్కొన్నారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

భక్తిభావాన్ని పెంచుకోవాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 26 : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరిలో నిర్వహిస్తున్న సవార్ లచ్చమ్మ పండుగ సందర్భంగా సోమవారం లచ్చమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఇండ్ల నిర్మాణానికి అనుమతించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 26: గత ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని బాధితులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మండలంలోని మహిమూద్‌పట్నం రెవెన్యూ గ్రామ పరిధిలో 45మంది నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వగా, రెవెన్యూ అధికారులు తమకు స్థలం కేటాయించి హద్దులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ స్థలంలో ఇటీవల ఒక లబ్ధిదారు ఇంటి నిర్మాణ పనులు చేపడుతుంటే రెవెన్యూ, పోలీస్ అధికారులు వచ్చి అడ్డుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి మేరకే అధికారులు వచ్చి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే తమ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరా రు. వెంకన్న, నరేశ్, విజేందర్, మల్లేశ్, గణేశ్, సౌజన్య ఉన్నారు.

రైతువేదికలో టీవీ ఏర్పాటు

నర్సింహులపేట, ఫిబ్రవరి 26: స్థానిక రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కోసం టీవీ, స్పీకర్ సోమవారం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రంలోని రైతువేదికలో మాత్రమే కాన్ఫరెన్స్ కోసం టీవీ ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులు తమ పంటల్లో వస్తున్న చీడపీడల నివారణపై మాట్లాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏఈవో కరిష్మ ఉన్నారు.

ఎంపీడీవోగా విజయలక్ష్మి

దంతాలపల్లి, ఫిబ్రవరి 26: ఎంపీడీవోగా జీ విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో వివేక్‌రామ్ బదిలీపై కేసముద్రం వెళ్లారు. మహబూబాబాద్‌లో పనిచేస్తున్న విజయలక్ష్మిని దంతాలపల్లికి బదిలీ చేయగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

నర్సరీల్లో ఎండిపోతున్న మొక్కలు

చిన్నగూడూరు, ఫిబ్రవరి 26: నర్సరీల్లో మొక్కలు ఎండిపోతున్నా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదు. హరితహారంలో గత ప్రభుత్వం అన్ని పంచాయతీల పరిధిలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకానికి ప్రత్యేక చర్యలు తీసుకుంది. కానీ ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యంతో జయ్యారం, తదితర గ్రామాల్లో మొక్కలు ఎండిపోతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

జయ్యారం నర్సరీలో ఎండిపోతున్న మొక్కలు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

గార్ల, ఫిబ్రవరి 26 : తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని పుల్లూరు గ్రామ పరిధిలోని సూర్యతండాలో ఖాళీ బిందెలతో రోడ్డు పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు వారాలుగా తాగునీటికి తీవ్ర ఇబ్బంది ఉన్నప్పటికీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. తండాలో సుమారు 20కుటుంబాలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆజ్మీరా శ్రీను, రమేశ్, సాయి, ప్రవీణ్, రాందాస్, సీతా, మంజుల, హరి, వినోద్ పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో రోడ్డుపై ఆందోళన చేస్తున్న గిరిజన మహిళలు

'పల్స్ పోలియో'పై అవగాహన

దంతాలపల్లి, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్‌పోలియోపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ మార్చి 3న ఐదేండ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో నివారణ చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలోని దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల్లో 6,652 మంది పిల్లలను గుర్తించామని, వారికి పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. రెండు మండలాల తహసీల్దార్లు శ్రీనివాస్, నాగరాజు, ఎంపీడీవోలు విజయలక్ష్మి, శ్రీనివాస్, ఎంపీవోలు అప్సార్‌పాషా, సోమ్లానాయక్, సీహెచ్‌వో బాలాజీ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

దంతాలపల్లి, ఫిబ్రవరి 26: వీధి కుక్కల దాడిలో 16 గొర్రెలు మృతిచెందిన ఘటన సోమవారం మండలంలోని బొడ్లాడలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గౌరి వీరయ్య రోజూ మదిరిగానే గొర్రెలను దొడ్డిలో ఉంచగా ఆదివారం రాత్రి వీధి కుక్కలు దాడి చేశాయి. 16గొర్రెలను దారుణంగా కొరికి చంపేయగా మారో నాలుగింటిని తీవ్రంగా గాయపరిచాయి. తెల్లవారుజామున లేచి చూడగా గొర్రెలు మృతిచెంది ఉండడంతో బోరున విలపించారు. దీంతో రూ.1.50లక్షల విలువైన గొర్రెలు మృతిచెందినట్లు బాధితుడు తెలిపారు.

బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 26: మండలంలోని కేసముద్రం విలేజీ ఎన్‌టీఆర్ విగ్రహం నుంచి కల్వల గ్రామం వరకు చేపట్టిన బీటీ రోడ్డును త్వరగా పూర్తిచేయాలని కోరుతూ రైతులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఐటీడీఏ నిధుల ద్వారా గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయగా, 5నెలల క్రితం పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ పూర్తి చేయలేదని వారు తెలిపారు. రోడ్డుపై కంకర పోయడం వల్ల పశువులు, వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలతో బీటీ రోడ్డు నిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరారు. గుండు దామోదర్, కముటం కృష్ణమూర్తి, లక్కాకుల సత్యనారాయణ, కొంతం మనోహర్, తోట శ్రీనివాస్, నాగన్న, ఎస్ శివ ఉన్నారు.

కస్తూర్బాలో కుక్కర్ పేలి వర్కర్‌కు గాయాలు

గాయాలైన స్వప్న

చిన్నగూడూరు, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కుక్కర్ పేలి మహిళా వర్కర్‌కు గాయాలైన ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. స్థానిక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం కేజీబీవీలో విద్యార్థినులకు సాయంత్రం కిచెన్‌లో వంట చేస్తుండగా కుక్కర్ పేలి పెద్ద శబ్దం వచ్చింది. తోటి సిబ్బంది కిచెన్‌కు వెళ్లి చూసే సరికి వర్కర్ స్వప్న గాయాలై కింద పడి ఉంది. చేతిపై, ముఖంపై కాలిన గాయాలుకాగా ప్రథమ చికిత్స తర్వాత వెంటనే అంబులెన్స్‌లో మహబూబాబాద్‌కు తరలించారు.

ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసిన ఏడీఏ

'నమస్తే' కథనానికి స్పందన

పెద్దవంగర, ఫిబ్రవరి 26: యూరియా కొరతతో ఫెర్టిలైజర్స్ షాపు యజమానులు అధిక ధరలకు విక్రయించడం, ఇతర మందులు లింకు పెట్టడంపై సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. సోమవారం ఏడీఏ కె.శోభన్‌బాబు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మండలంలోని కొన్ని షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి నిల్వలు, రికార్డులను పరిశీలించారు. కానీ తనిఖీకి వస్తున్న సమాచారం ముందే తెలుసుకున్న